# అగ్గిపెట్టెలో ఇమిడే చీరకు మిస్ వరల్డ్ ఫిదా



**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల నేతన్న ప్రతిభకు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అబ్బురపడ్డారు. జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఇంత చిన్న అగ్గిపెట్టెలో అమరిన చీరను నేసిన నేతన్నను అభినందించారు. వివరాల్లోకి వెళితే.. 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం 2024 మిస్ వరల్డ్ పోటీలలో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల భామ క్రిస్టినా హైదరాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కళాకారుల అద్భుత పనితీరును మిస్ వరల్డ్ క్రిష్టినాకు పరిచయం చేశారు. అందులో భాగంగా సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ఖండాంతరాలకు వ్యాపింప చేసిన వెల్ది హరిప్రసాద్ తాను నేసిన చేనేతలను మిస్ వరల్డ్ కు చూపించారు. అద్భుత నైపుణ్యంతో నేసిన చేనేత వస్త్రాలను చూసిన మిస్ వరల్డ్ క్రిస్టినా నేతన్న పనితీరుకు మంత్రముగ్ధులయ్యారు. అగ్గిపెట్టెలో ఇమిడి చీరను ప్రత్యేకంగా తన భుజాలపై వేసుకొని ఫోటోలకు ఫోజులిచ్చారు. మిస్ వరల్డ్ సిరిసిల్ల చేనేతలను ప్రశంసించడం పట్ల నేత కళాకారుడు హరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల కీర్తిని విశ్వవ్యాప్తం చేసే దిశగా మరిన్ని ఆవిష్కరణలను రూపొందిస్తానని హామీ ఇచ్చారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**ప్రజానావ, తాండూర్:** పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు ఎవరు గుమిగూడొద్దని సూచించారు. పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాల్లో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతులు లేవన్నారు. పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్, జిరాక్స్ షాపులు మూసివేసి ఉంచాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, చర్యలు తప్పవని హెచ్చరించారు.



## వన్‌నేషన్.. వన్ ఎలక్షన్‌పై సమావేశం

**ప్రజానావ, సిరిసిల్ల:** వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్యఅతిథిగా ఎర్రం మహేష్, ఆడెపు రవీందర్, గూడూరి భాస్కర్, బోల్గం నాగరాజు, మ్యాన రాంప్రసాద్, ఊరకొండ రాజు, మొగిలి రాజు, నవీన్ యాదవ్, రాజు సింగ్, దోమల శ్రీకాంత్, కొండ నరేష్, ఎనగంటి నరేష్, బీజేపీ సిరిసిల్ల జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు, భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజానావ, తాండూర్:** తాండూర్ మండలం రేచిని రోడ్డు రైల్వే స్టేషన్ లో గురువారం తెల్లవారుజామున రవాణాకు సిద్ధంగా ఉన్న దాదాపు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఆర్పీఎఫ్ఏఎస్ఐ మోహన్ రాథోడ్, ఇన్‌స్పెక్టర్ఆర్పీఎఫ్రామగుండం బెల్లంపల్లి స్టాఫ్ పట్టుకున్నారు. రైలులో ప్రయాణికులు వాడే టాయిలెట్స్ లో రేషన్ బియ్యం ఉంచుతున్నట్లు సమాచారం అందడంతో ముందస్తుగా రేచిని రోడ్ రైల్వే స్టేషన్ చేరుకోగానే ప్లాట్‌ఫాం 2పై రవాణాకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను చూసి, బియ్యం స్మగ్లర్లు బియ్యాన్ని వదిలి పారిపోయారు. బియ్యాన్ని బెల్లంపల్లి రెవెన్యూ అధికారులకు అందజేయనున్నారు.

# పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి



**ప్రజానావ, వేములవాడ:** పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానుండగా, మండల కేంద్రంలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో జరగనున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మండల విద్యాధికారి భూక్యబన్నాజి తెలిపారు. మొత్తం మండల కేంద్రాల్లో ఆరు పరీక్షా కేంద్రాల్లో 1243 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారన్నారు. ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 నుండి 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్, బ్లూ, బ్లాక్ పెన్, లాంగ్ స్కేల్ వెంట తెచ్చుకోవాలని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలో నిర్ణీత సమయం 9.30 నిమిషాలు తర్వాత ఐదు నిమిషాలు అనగా9.35 నిమిషాల వరకు వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారని చెప్పారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని మండల విద్యాధికారి బన్నాజీ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్ బుర సదానందం, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ లక్ష్మణ్, పట్టణ సీఆర్పీ ఆకుల శ్రీనివాస్ తో పరీక్ష ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

## బాల్య వివాహం అడ్డగింత



**ప్రజానావ, నేరడిగొండ :** మండలంలోని బొందిడి గ్రామంలో బాల్య వివాహాన్ని అధికారులు గురువారం అడ్డుకున్నారు. కుటుంబీలకు కౌన్సెలింగ్ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. బొందిడి గ్రామంలో ఇంటర్మీడియట్ మెదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి(17)కి పెళ్లి నిశ్చయించగా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌మంజుల కల్పించుకొని, డిస్ట్రిక్ట్‌చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్ వారి సహకారంతో గ్రామానికి వెళ్లి బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. అదేవిధంగా గ్రామస్తులకు బాల్యంలో వివాహాలు జిరిపితే జరిగే అనార్థాలు, చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ యాక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ సతీష్ , పీవోఐసీ స్వామి, సోషల్ వర్కర్ రవికాంత్, అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## గతం మర్చిపోతే భవిష్యత్తు ఉండదు



**ప్రజానావ, బోథ్ :** తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి, తమ నాయకుల మన్ననలు పొందడానికి బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ నోటికొచ్చినట్టు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై ఇష్టారీతిన విమర్శలు చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ బోథ్ కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతం మర్చిపోయిన వారికీ భవిష్యత్తు ఉండదని, నేడు పత్రికల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంటూ రాసుకుంటున్నాడంటే, అతనికి భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ రోజు ఆయన వేసుకున్న బట్టలు,ఆయన కట్టుకున్న ఇల్లు, తిరుగుతున్న కార్లు కాంగ్రెస్ పార్టీ భిక్ష అని, అలాంటిదని తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను పాత్రికేయులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించడం ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నామన్నారు.కాంగ్రెస్ నాయకుల నాలుకలు కోస్తామన్నా తుల శ్రీనివాస్ దమ్ముంటే బోథ్ బస్టాండ్‌కు రావాలని, ప్రజలే తన సరైన బుద్ధి చెబుతారని అన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల జోలికి రాకుండా ఉండాలని హెచ్చరించారు.



## క్రీడలతో మానసికోల్లాసం

### క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన చల్మెడ

**ప్రజానావ, కోనరావుపేట:** కోనరావుపేట మండలం ధర్మారం, సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ, తల్లిదండ్రులు పొట్లపల్లి రాజేశ్వర్ రావు, వజ్రమ్మ స్మారకార్థం ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడమే కాకుండా యువత ప్రతిభను వెలికి తీసే విధంగా దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులను ముందుగా పరిచయం చేసుకొని వారికి టోర్నమెంట్ లో బాగా రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, బండ నరసయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకుమార్, గోపు పరశురామ్, అక్కరాజు శ్రీనివాస్, వరుణ్, గంగాధర, వంశి, మల్లేష్, శ్రీనివాస్, రాజు, శివతేజ తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**ప్రజానావ, నేరడిగొండ:** వాహనాలు నడిపి తప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ఎల్ శ్రీకాంత్ అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్, యాజమానులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్థ్యాన్ని మించి ఆటోల్లో ప్రయాణికులను తోలరాదని సూచించారు. డ్రైవర్‌కు లైసెన్స్ కల్గి ఉండి, వాహన సంబంధిత పత్రాలు తప్పనిసరి సరి చూసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం స్థానిక ఆటో, వాహన డ్రైవర్లతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే దేశం.. ఒకే ఎన్నికపై బీజేపీ సమావేశం



**ప్రజానావ, కోనరావుపేట:** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో శ్రీనివాస కల్యాణ మండపంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో ఒకే దేశం.. ఒకే ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు జరుగుతే దేశం సుభిక్షంగా ఉంటుందని, ఎన్నికలకు జరిగే ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. రేపటి రోజుల్లో ఊరూరున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు దేశం కోసం పనిచేయడానికి ముందుకు వస్తారని, పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా ఇన్‌చార్జి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా కృష్ణ స్వామి, పళ్ళం అన్నపూర్ణ, మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్,జితేందర్ రెడ్డి, గ్యార శేఖర్,తీగల జయశ్రీ, నాయకులు కార్యకర్తలు పాలుగోన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



**ప్రజానావ, నేరడిగొండ :** విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ముత్యాలి బాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ముత్యాలి బాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ పరీక్ష సామగ్రి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పదిలో మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఓ రజిత ,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కరణ్ సింగ్, అంబారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# మిషన్ భగీరథ నీటిని తాగాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ప్రజానావ, ఆదిలాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' నీరు ప్రతి గ్రామానికి అందుబాటులో ఉందని, ఆదిలాబాద్ జిల్లా, గ్రామస్తులు కూడా ఈ నీటిని సురక్షితంగా తాగవచ్చని, దీని ద్వారా వేసవిలో నీటి సమస్యలు రాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఖండాల, గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ, లంబాడి తాండ, కొలాంగుడ గ్రామాలను అధికారులు నీటి సమస్యపై సందర్శించడం జరుగుతుందని, ఖండాల గ్రామస్తులు, సుంగాపూర్ గోండు గూడ గ్రామంలో సుమారు 70 కుటుంబాలు, కొలంగూడ గ్రామంలో సుమారు 48 కుటుంబాలు, లంబాడి తాండ గ్రామంలో సుమారు 112 కుటుంబాలు నివసిస్తున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తుంది కానీ, గ్రామస్తులు నీరు తాగడానికి నిరాకరించడంతో ఎక్కడో సుదూరంలో ఉన్న చేతి పంపు, బావుల నుండి నీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులు మిషన్ భగీరథ నీరు తాగడం వల్ల ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని, మిషన్ భగీరథ నీరు తాగడం వల్ల గ్రామాల్లో నీటి సమస్య ఉ ఒడదన్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల బావులు, చేతి పంపులలో నీరింకిపోవడం లాంటివి జరిగితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని, ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేయడం జరుగుతుందనీ అన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



**ప్రజానావ, తాండూర్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని తాండూర్ మాదారం ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య అన్నారు. గురువారం తాండూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడిన వారు నిరుత్సాహపడకుండా విజయం వైపుకు పయనించాలన్నారు.క్రీడ ప్రాంగణంలో అందరూ క్రీడాకారులు స్నేహితుల్లాగా కలిసిమెలిసి ఆటలను ప్రదర్శించుకోవలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ముగింపు రోజున మొదటి బహుమతి 40వేల నగదుతో పాటు మెమొంటో, రెండో బహుమతి 20వేలతో పాటు మెమొంటోను నిర్వాహకులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాసాడి శశివర్ధన్, మైదం అనిల్ ,శివ ,అనుదీప్ రాజు, సహన కిరణ్, శ్రీధర్ ,సల్మాన్ ఖాన్, ప్రమోద్, వెంకటస్వామి తోపాటు బిజెపి సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు రాయితీపై పనిముట్లు




**ప్రజానావ, దహెగాం:** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50%, ఇతర మహిళా రైతులకు 40% రాయితీపై వ్యవసాయ పనిముట్లు ఇస్తున్నట్టు ఏఈవో సుస్మిత తెలిపారు. దహెగాం మండలానిక బ్యాటరీ స్ప్రేయర్లు 6, పవర్ స్ప్రేయర్లు 7, రోట వేటర్స్ 4, కల్టివెటెర్స్ 4, ట్రాక్టర్ 1, బ్రష్ కట్టర్ 1, బాన్డ్ ఫార్మర్ 1 మంజూరయ్యాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల వారు దరఖాస్తు ఫారం, మహిళా రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, సాయిల్ హెల్త్ కార్డు, 2 పాస్ ఫొటోస్, ఆర్సీ(రోట్ వెటర్, కల్టివెటెర్ కావలసిన రైతులు) పత్రాలన్నీ జతపరచి వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలని వివరించారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం




**ప్రజానావ, ఆదిలాబాద్:** అక్రమ సరుకు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ అన్నారు. బుధవారం రాత్రి ఉట్నూర్ మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వాహనంలో 20 క్వింటాళ్ల రేషన్‌బియ్యం లభ్యమైందన్నారు. ఉట్నూర్ కు చెందిన రేషన్ షాప్ డీలర్ నల్ల కిష్టయ్య, వాహన డ్రైవర్ ఠాకూర్ అరుణ్ సింగ్, ఠాకూర్ ధారా సింగ్, గ్యాన్ సింగ్ అనే వ్యక్తులు అక్రమంగా సరుకు రవాణా చేసే క్రమంలో పట్టుబడ్డారని తెలిపారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసిన వాహనాన్ని సీజ్ చేసినట్టు చెప్పారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు



**ప్రజానావ, ఇచ్చోడ:** ఇచ్చోడ మండలం లోని జున్ని గ్రామంలో వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న అఖండ హరినామా సప్త ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ నిత్యం భక్తి శ్రద్దలతో మెలగడం వలన సమాజంలో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. అనంతరం గ్రామంలో మంజూరైనా నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు క్రిష్ణరెడ్డి, గాడ్గే సుభాష్, ఏడమల రాజేశ్వర్ రెడ్డి, తిరుమల్ గౌడ్, పోసాలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 22, 23న ఇందిరా ఫెల్లోషిప్ క్యాంప్

**కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ**




**ప్రజానావ, ఆసిఫాబాద్:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం చోర్ పల్లి గ్రామంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఇందిరా ఫెల్లోషిప్ తెలంగాణ రాష్ట్ర బూట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు శక్తి అభియాన్,ఇందిరా ఫెల్లోషిప్ ఆదిలాబాద్ లోక్ సభ కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క హాజరు అవుతారని తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జ్ఞాపకార్థం, రాజకీయాలు , పాలనతో సహా ప్రతి రంగంలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. దీనిని రాహుల్ గాంధీ అక్టోబర్ 14, 2023న తొలిసారిగా ప్రారంభించారన్నారు. మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావడం, ప్రతి రంగంలోనూ తమదైన ముద్ర వేయడానికి వీలుగా నాయకత్వ లక్షణాల కోసం శిక్షణ ఇవ్వడం అని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం మహిళలందరూ ఇందిరా ఫెల్లోషిప్ లో చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా పెల్లోషిప్ సభ్యులు దుర్గం కళావతి, యశోద, ఇందిరా,ప్రతిభ,విజయ,రాజేశ్వరి, పద్మ,,శంకరమ్మ, రేణుక, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందూర్ సుధాకర్, ఆత్రం భీమ్రావు,సిడాం తిరుపతి,టెకం గంగారం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు సమయంలో ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ప్రజానావ, ఆదిలాబాద్ :** విపత్తు సంభవించినప్పుడు స్థానికంగా ఉండే యువత, అధికారులు స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అందించే శిక్షణాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ తరపున ఆపదమిత్ర పేరుతో టీటీడీసీలో ఈనెల 17 నుంచి 29వ తేది వరకు నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గురువారం సందర్శించారు. శిక్షణకు వస్తున్న గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు యువకులతో మాట్లాడారు. శిక్షణ అందిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన శిక్షణను అందించాలని సూచించారు. వారం రోజుల పాటు ఆయా శాఖల అధికారులు విపత్తు సమయంలో అనుసరించే విదానాలు, ప్రాణాలు ఎలా కాపాడాలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విపత్తు సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్ రావడానికి సమయం పడుతుందన్నారు. ఆ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా స్థానికంగా ఉండే వారికి ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, సివిల్ సప్లయి, పంచాయతీ కార్యదర్శులు, యువకులు నిత్యం వంద మందికి 17 నుంచి 29వ తేది వరకు వారం రోజుల పాటు భోజన సదుపాయంతో శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో విపత్తులు సంబవించిన సమయంలో వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమలో డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, వైద్యులు డాక్టర్ హరీష్, యు.స్వామి, సిబ్బంది ప్రభాకర్‌స్వామి, మహేందర్ తదితరులున్నారు.

## భాష్యం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం



**ప్రజానావ, కాప్ర :** ఏఎస్ రావునగర్‌లోని భాష్యం స్కూల్‌లో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీడియాట్రిషన్ డాక్టర్ ఇందుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యత, విద్యార్థుల ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. చిన్న పిల్లలు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు టోపీలు, గౌనులు ధరింప చేశారు. భాష్యం స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ మార్కండేయులు, ప్రిన్సిపల్ అమరేశ్వర రావు, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ వనిత మేరీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కె. విద్యాసాగర్**

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** రాష్ట్రంలో నూతనంగా మంజూరు కాబడిన ఇండియన్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్‌లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరానికి కేటాయించిన 60 సీట్లకు చేనేత, జౌళి సాంకేతిక డిప్లొమా కోర్సులో ప్రవేశం కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కే విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేండ్ల కోర్సు వ్యవధిలో 6 సెమిస్టర్లు ఉంటాయని, కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి/తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, జూలై 1, 2025 నాటికి బీసీ/జనరల్ కేటగిరీలకు 23 సంవత్సరాల వయసు, షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్ తెగల వరికి 25 సంవత్సరాల వయసు వరకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారం లోగా హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9030079242 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కవిత చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజానావ, ఉట్నూర్:** తెలంగాణ రాష్ట్ర బీసీ బిల్లు కోసం ఎమ్మెల్సీ కవిత ఉద్యమాన్ని మరింత ముందుకు సాగించడంతో ఎట్టకేలకు ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిందని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ తెలిపారు. ఉట్నూర్ మండల కేంద్రంలో కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బీసీ సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుట మహేందర్, క్రాంతి కుమార్, బాబా శ్యామ్, కుర్సెంగా భూమన్న, కోలా సత్తన్న, సాజిద్, పొన్నం సాయి కుమార్,కొల్లిపాక సుమన్, సూర్య భాను యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## ఓటరు జాబితా రూపకల్పనకు పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ప్రజానావ, ఆసిఫాబాద్ :** స్పష్టమైన ఓటర్ జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 19.03.2025 వరకు ఆన్లైన్లో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 6,7,8 ఫారం 5481 దరఖాస్తులు వచ్చాయన్నారు. 4559 దరఖాస్తులను పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలు సరిగ్గా లేని 369 తిరస్కరించినట్లు పేర్కొన్నారు. 553 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను అందించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

